అలిపిరి టోల్‌గేట్‌లో అత్యాధునిక సాంకేతికత

-చెకింగ్ పాయింట్లు పెంపు

-అత్యాధునిక సిసికెమెరాలు,స్కానింగ్ యంత్రాలు

ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:

ఏడుకొండలపైకి అన్యమతస్థులతోబాటు అన్యమతవాహనాలు ,నిషేధిత పదార్థాలు యధేచ్ఛగా చేరుకొంటుండటంతో పవిత్రత దెబ్బతింటోందని హిందూ భక్తులు మనోవేదన చెందుతున్నారు. దీన్ని పూర్తిగా అరికట్టడానికి తిరుమలకు ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి తనిఖీకేంద్రంలోనే తనిఖీలను మరింత పటిష్టంచేసే దిశగా టిటిడి అధికారులు కార్యచరణ రూపొందిస్తున్నారు. అటు అలిపిరి కాలినడక మార్గంతోబాటు ఇటు తిరుమల ఘాట్‌రోడ్డుపై ప్రయాణించే భక్తులతో బాటు లగేజీలను, వాహనాలను మరింత నిశితంగా తనిఖీ చేసేందుకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరికరాలను,స్కానింగ్ యంత్రాలను తీసుకువచ్చేందుకు నివేదికలు తయారు చేస్తున్నారు. ఈ నివేదికల ఆధారంగా రానున్న రెండునెలల్లో అలిపిరి టోల్‌గేట్ విస్తరణతోబాటు వాహనాల తనిఖీని మరింత పటిష్టంగా చేసేవీలుకలగనుంది. ప్రస్తుతం అలిపిరి టోల్‌గేట్‌లో వేకువజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు భద్రత సిబ్బంది ఎస్‌పిఎఫ్, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది 200మంది వరకు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారు. దేశం నలుమూలల నుండి వస్తున్న యాత్రికులతోబాటు 10వేలకుపైగా వాహనాలు, 450వరకు ఆర్టీసి బస్సులు, రెండువేల వరకు స్థానిక వాహనాలు,ట్యాక్సీలు, మరో వెయ్యివరకు ద్విచక్రవాహనాలు ఇలా పెద్దసంఖ్యలో అలిపిరి టోల్‌గేట్ దాటుకునే రావాలి. అక్కడ మూడంచెల తనిఖీలు చేస్తున్నా ఏదో ఒకమార్గంలో అక్రమార్కులు అన్యమత వాహనాలను, అన్యమతానికి చెందిన వస్తువులతో,నిషేధిత వస్తువులను కొండపైకి తీసుకువచ్చేస్తున్నారు. దీంతో తిరుమల పవిత్రత దెబ్బతింటోందనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న ఆందోళన. ఈ నేపథ్యంలో అలిపిరి తనిఖీ కేంద్రంలో మరింతమంది సెక్యూరిటీ సిబ్బందిని పెంచే దిశగా కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అలిపిరి టోల్‌గేట్ విస్తరణ అంశంపై తాజాగా టిటిడి ఈఓ జె.శ్యామల రావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సంబంధిత విభాగం అధికారులతో సమీక్షించడం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. అదేగాక అలిపిరిలోనే బేస్‌క్యాంప్ ఏర్పాటుకు దిశగా అడుగులేస్తున్నారు. ఈ సమయంలో అలిపిరిని భద్రత పరంగా మరింత పటిష్టం చేయాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అత్యాధునిక సిసికెమెరాలు ఏర్పాటు, వాహనాలు,లగేజీ స్కానింగ్ యంత్రాలు అవసరమైన వాటిని వీలైనంత త్వరగా ఏర్పాటుచేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. తిరుమల ఆలయ భద్రతతోబాటు భక్తుల రక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి,నిఘావర్గాల నుండి వస్తున్న ఆదేశాలతో అలిపిరి టోల్‌గేట్‌లోనే నిఘాను మరింత బలోపేతం చేసేందుకు టిటిడి సిద్ధమైంది. టోల్‌గేట్‌లో చీమచిటుక్కుమన్నా తక్షణం తెలుసుకునేలా ,కనిపెట్టేలా అలర్ట్‌గా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు. తనిఖీకేంద్రంలో 12లేన్లను 15లేన్లుగా విస్తరించడానికి చర్యలు చేపడుతున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గ్రంధి పవిత్రప్రతిష్టతో

పవిత్రోత్సవాలు ఆరంభం

తిరుపతి,జూలై 7ప్రభాతవార్త: తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో పవిత్రంగా జరిగే పవిత్రోత్సవాలు సోమవారం ఉదయం వేదోక్తంగా ఆరంభమయ్యాయి. ఉదయం శాస్త్రోక్తంగా కైంకర్యాలతో మొదలైన ఈ పవిత్రోత్సవాలు పంచ మూర్తుల ఉత్సవర్లకు అభిషేకం జరిగింది. సాయంత్రం కలశస్థాపన, కలశపూజ, అగ్నికార్యం, హోమం, లఘుపూర్ణాహుతి, గ్రంధిపవిత్ర ప్రతిష్ట చేశారు. నేటి ఉదయం గ్రంధి పవిత్ర సమర్పణ ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

విధ్వంసం వద్దు.. అభివృద్ధి ముద్దు

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్

మాట్లాడుతున్న మంత్రి సత్యప్రసాద్

సత్యవేడు, జూలై 7 ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని ధ్వంసం నుంచి వికాసం వైపు గాడిలో పెడుతున్నట్టు రాష్ట్ర రెవెన్యూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం సత్యవేడు బేరిశెట్టి కల్యాణ మండపంలో నియోజకవర్గ పార్టీ ప్రోగ్రాం సమన్వయకర్తగా నూతనంగా నియమితులైన శంకర్‌రెడ్డి పరిచయ వేదిక కార్యక్రమం టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే హేమలత, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, డాక్టర్ శ్రీపతిబాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ళలో రాష్ట్ర అభివృద్ధి, పరిపాలన చిన్న భిన్నమైందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళుతున్నట్లు గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ సహాయం తప్పకుండా వస్తుందన్నారు. నియోజకవర్గంలో తలెత్తిన కొన్ని ఇబ్బందుల వల్ల పార్టీ కార్యక్రమాలు సజావుగా సాగడానికి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లుగా శంకర్‌రెడ్డి నియమితులైనట్టు మంత్రి ఆయనను పరిచయం చేశారు.

న సత్యవేడు అభివృద్ధి ఇక పరుగులు

ఇకపై నియోజకవర్గం పార్టీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా కలసికట్టుగా ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ విజయవంతంచేయాల న్నారు. అయితే తాను ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నందు వల్ల పర్యవేక్షిస్తానన్నారు. పైగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పార్టీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి పరుగులు పెట్టించడం ఖాయమన్నారు. శంకర్‌రెడ్డికి అందరూ సహకరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నారు.

బాధ్యతగా పని చేస్తా...

పార్టీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ గురుతర బాధ్యతలు అప్పగించిన నాయుడు, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగాపార్టీని ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తానన్నారు. తదనంతరం సుపరి పాలనలో తొలి అడుగు కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు.

న ఘన సత్కారం...

అంతకు ముందు మంత్రి సత్యప్రసాద్‌తో కలసి టీడీపీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి సత్యవేడుకు చేరుకోగానే పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలనుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు సన్మానం చేసే కార్యక్రమంలో క్యూ కట్టడం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, మాజీ ఎంపీపీ మస్తాన్, సతీష్ నాయుడు, కన్నయ్య నాయుడు, గిరి, టీడీపీ మండల నాయకులు మురళి(చికెన్ చిన్న), శశిమోహన్ నాయుడు, సుందరరామిరెడ్డి, ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చెరువుల్లో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

వి.కోట, జూలై 7ప్రభాతవార్త

వి.కోట మండలంలో చెరువుల్లో మట్టిని ఇష్టారాజ్యంగా కన్పించిన చోటల్లా తవ్వేస్తున్నారు. వి.కోట పట్టణంలో సుమారు 128 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో పగలు,రాత్రి తేడా లేకుండా రియల్ వ్యాపారులు తరలిస్తున్నారు. జెసిబిలు, ట్రాక్టర్లతో చెరువులను చెరబట్టి మట్టిని కొల్లగొడుతూ తమ లేఔట్ భూముల చదును తరలించుకుంటున్నారు. ఇదేంటని ఎవరైనా అడిగితే తాము పర్మిషన్ పొందామని ఒక్కమాటలో దాటేస్తున్నారు. సాధారణంగా రైతుల పొలాలకు చెరువు మట్టి తరలించుకునే వెసులుబాటు ఉంది. అది కూడా అధికారుల అనుమతితోనే. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం నిబంధనలు ఖాతరు చేయక ఆడిందే ఆటగా మారుతోంది. చెరువుల్లో మట్టి కోసం ఎక్కడపడితే ఎక్కడ పెద్ద పెద్ద గోతులు తీస్తున్నారు. ఒకవేళ వర్షాలు బాగా కురిసి చెరువులకు నీళ్లు చేరితే ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయో ఊహించుకోవ చ్చు. ఈ విషయంగా తహశీల్దా ర్‌ను వివరణ కోరేందుకు యత్నిం చగా ఆయన అందుబాటులో లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలను నిలుపుదల చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జగన్ పర్యటనకు పోలీసు ఆంక్షలు

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ చందోలు

హెలిప్యాడ్ వద్ద 30 మంది నేతలు, మ్యాంగో యార్డు వద్ద 500 మంది రైతులకు అనుమతి

- రోడ్‌షోలు, బహిరంగ సభలకు చెక్ : ఎస్పీ మణికంఠ చందోలు

చిత్తూరు, జులై 7 ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డులో మామిడి రైతులను పరామర్శించడానికి వస్తున్న నేపథ్యంలో పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రతిపక్ష వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను ఉద్దేశించి చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ మణికంఠ చందోలు విలేకరులతో మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్ పర్యటనకు షరతులతో కూడిన అనుమతులు ఇస్తున్నట్లు చెప్పారు. బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డులో బుధవారం మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్ పర్యటించే ఈ పర్యటనకు షరతులతో కూడిన అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బంగారుపాళ్యంలో పర్యటించే ప్రాంతాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా మామిడి మార్కెట్ యార్డు, హెలిప్యాడ్ ప్రాంతం, రూట్ మ్యాప్ తదితర అంశాలను ఇప్పటికే పరిశీలించడం జరిగిందన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వుండటానికి, అలాగే ఇతర జిల్లాల్లో జరిగిన కొన్ని సంఘటనలను దృష్టిలో వుంచుకుని హెలిప్యాడ్ వద్ద 30 మంది నేతలను మాత్రమే అనుమతిస్తామని ఎస్పీ మణికంఠ చందోలు స్పష్టం చేశారు. అలాగే మామిడి మార్కెట్ యార్డులో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మామిడి రైతులతో పాల్గొనే ముఖా ముఖి కార్యక్రమంకు 500 మంది మామిడి రైతులను అనుమతించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన ముగిసే వరకు ఎలాంటి రోడ్ షోలు, బహిరంగ సభలకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. మామిడి మార్కెట్ యార్డుకు ప్రక్కన పాఠశాలలు, పెట్రోల్ బంకులు వుండటంతో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా వుండటానికి మార్కెట్ యార్డులో మామిడి రైతులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి 500 మంది రైతులను మాత్రమే అనుమతించినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే హెలిప్యాడ్ చుట్టూ డబుల్ లేయర్ బారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని, వైఎస్ జగన్ పర్యటనలో ఎలాంటి ఇబ్బంది లేకుండా వుండటానికి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు సంబంధించి ఎలాంటి జన సమీకరణలు జరగకూడదని, కూడలి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇది వరకు సత్యసాయి జిల్లా, ప్రకాశం జిల్లా, పల్నాడు ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా బంగారుపాళ్యంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు ఆంక్షలు విధించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఎవరైనా షరతులను ఉల్లంఘిస్తే, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే, ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలఉు తీసుకుంటామని ఎస్పీ మణికంఠ చందోలు హెచ్చరించారు.

సమస్యలపై అర్జీల వెల్లువ

- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 332 సమస్యలు

చిత్తూరు, జులై 7 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్ లో ప్రతి సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ వారం సమస్యలపై అర్జీలు వెల్లువెత్తాయి. కలెక్టర్ సుమిత్ కుమార్‌కు సోమవారం ఒక్కరోజు జిల్లా నలుమూలల వున్న ప్రజల నుండి సమస్యలపై 332 అర్జీలు అందాయి. ఈ అర్జీలను పరిశీలించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ సత్వరం పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కడా ఎలాంటి పెండింగ్ లేకుండా సమస్యలను క్షేత్ర స్థాయికి వెళ్ళి సత్వరం పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ప్రతి అర్జీకి ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని, సంబంధిత అర్జీఓలు వారి పరిధిలోని మండలాల్లో పర్యటించి ఎండార్స్‌మెంట్లను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, డిఆర్ఓ మోహన్‌కుమార్, అర్డీఓ శ్రీనివాసులు, డిప్యుటీ కలెక్టర్ అనుపమ, విజయలక్ష్మీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదమే.. అయినా పట్టించుకోరు

- శిథిలావస్థలో బ్రిటీష్‌కాలం నాటి కాళంగి వంతెన

పిచ్చిమొక్కలు, శిథిలావస్థలో ఉన్న కాళంగి నది బ్రిడ్జి

సూళ్లూరుపేట, జులై 7 ప్రభాతవార్త

ప్రమాదమే.. ఈ విషయం ప్రతి ఒక్కరికీ తెలుసు.. అయినా ఎవరూ పట్టించుకోరు. ఏళ్లు గడుస్తున్న కొద్దీ ఈ బ్రిడ్జి దుస్థితి మాత్రం మారడం లేదు. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో నిర్మించిన ఈ బ్రిడ్జి ప్రస్తుతం పిచ్చి మొక్కలు మొలిచి నెరెలుబారి శిథిలావస్థకు చేరుకుంది. సూళ్లూరుపేట పట్టణంలోకి చెన్నై వైపు నుంచి వచ్చే వాహనాలు ప్రవేశించాలంటే ఈ వంతెన మార్గమే కీలకం. గతంలో ఈ బ్రిడ్జికి స్వల్ప మరమ్మతులు చేసి ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దారు. కాగా, అప్పటి నుంచి దీని అతీగతీ పట్టించుకోకపోవడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి సూళ్లూరుపేటకు విచ్చేసిన సందర్భంగా ఈ వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇదే వంతెనకు నిధులు మంజూరు చేస్తామని ప్రకటన చేశారు. కానీ అప్పటి నుంచి ఈ వంతెన దుస్థితి మాత్రం మారడం లేదు. గత వైసీపీ హయాంలో మాత్రం ఈ వంతెన నిర్మాణానికి సుమారు రూ.36 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి దాన్ని అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. తర్వాత ఎన్నికలు రావడం, ఆ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో తిరిగి ఈ ప్రతిపాదన మూలనపడింది. 2024లో జరిగిన ఎన్నికల్లో ఇది ప్రధాన అస్త్రంగా మారింది. ప్రస్తుత ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఈ వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మిస్తామని ఎన్నికల హామీగా ప్రకటించారు. ప్రస్తుతం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సమయంలో కూడా ఈ వంతెన గురించి పట్టించుకున్న పాపానపోవడం లేదు. పదిరోజులు క్రితం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఈ వంతెనను పరిశీలించారు. అక్కడి నుంచే ఆర్ అండ్‌బి డిఇతో ఫోన్‌లో మాట్లాడి ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మతులు చేయాలని సూచించారు. అయినప్పటికీ ఈ వంతెన గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీంతో పాటు భారీ వాహనాలు, బస్సులు ఈ వంతెనపై ప్రయాణం నిషేధించినప్పటికీ, కంపెనీ బస్సులు మాత్రం అప్పుడప్పుడు ఈ వంతెనపైనే పయనిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే శిథిలావస్థలో ఉన్న కాళంగి నది వంతెన కనుమరుగు కాక తప్పదు. అధికారులు, నేతలు స్పందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రణరంగంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి

ఆసుపత్రి ఆవరణలో యువకులు వీరంగం
భయంతో వణికిపోయిన రోగులు:
లేబర్‌రూంలో దాక్కున్న నర్సులు

శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రిలో పరిపాలన గాడితప్పింది. ఇక్కడ పని చేసే ఉన్నతాధికారులు తిరుపతిలో కాపురాలుంటూ ప్రతి రోజూ వెళుతుంటారు.రాత్రి డ్యూటీలో ఉండే మహిళలు బిక్కు బిక్కుమంటూ డ్యూటీలు నిర్వహించాల్సి వస్తుంది. ఇదే నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత కొందరుయువకులు గాయపడి వైద్యానికి వచ్చారు.వారికి ప్రాథమిక చికిత్స జరిపే లోపల ఆవరణ రణరంగంగా మారింది. సుమారు ఒక గంట సేపు యుద్ధ భూమిని మరపించింది.దాంతో డ్యూటీలో ఉన్న నర్సులు లేబర్‌రూంలోవెళ్ళి దాక్కున్నారు.రోగులు రక్షణ కోసం పరుగులు తీసారు. అయితే కొందరుయువకులు కత్తులు,కర్రలు,రాళ్ళతో దాడులకు పూనుకున్నారు. పరుగులు తీస్తున్న వారిని వెంటాడి మరి గాయపరచారు. ఈ సంఘటనలో ఆసుపత్రి ఆవరణంతా రక్తసిక్తమైంది.ఆర్ఎంఓ, సూపరింటెండెంట్‌లు,హెడ్ నర్సు తిరుపతిలో నివాసముంటూ అతిథుల్లా వచ్చి వెళుతుంటారు. ఆదివారం రాత్రి మహిళా డాక్టర్ సెలవులో ఉండటంతో డ్యూటీలో ఉన్న వారు భయభ్రాంతులయ్యారు.ఈదాడిలో మంచినీళ్ళ గుంటకు చెందినసుధాకర్; మునిరత్నం, మునిరాజాలు గాయపడ్డారు. నాలుగు రోజుల క్రితం ఓ హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్ కేసులో విద్యార్థులను విచారించటానికి వచ్చిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డికి ఆసుపత్రి వర్గాలు 'ఆసుపత్రిలో రాత్రి వేళ కొందరు ఇబ్బంది పెడుతున్నారని పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డివైయస్‌పికి ఆదేశించారు.

అసలేం జరిగిందంటే : డివైయస్‌పి

ఈ సంఘటనలకు సంబంధించి స్పందించిన డిఐయస్‌పి నరసింహామూర్తి మాట్లాడుతూ ఈ సంఘటనకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. అసలేం జరిగిందంటే శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం సర్కిల్‌లో గల తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రర్‌కార్యాలయం వద్ద మంచినీళ్ళ గుంటకు చెందిన ధనూష్, రోహిత్‌లతో పట్టణానికి చెందిన ఓ కాలనీకి చెందిన కె.భాను, చరణ్, కిరణ్‌లు(అన్నదమ్ములు) మోటార్‌బైక్‌కు సంబంధించి గొడవ పడ్డారు.ఈ సంఘటనలో ఇరు వర్గాలు కొట్టుకున్నట్లు తెలుస్తుందన్నారు. ఈ దాడుల్లో ధనూష్,రోహిత్‌లు గాయపడగా సమీపంలోని తమ బంధువులు సుధాకర్, మునిరత్నం, మునిరాజాలకు గొడవకు సంబంధించి వివరించగా వారు గాడపడ్డవారిని శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రి వద్దకు చేర్చినట్లు డివైయస్‌పి వివరించారు. దాంతో రెచ్చిపోయిన కె.భాను బ్రదర్స్ తమ సహాచరులతో ఆసుపత్రి ఆవరణకు చేరుకున్నారు.అక్కడ బీభత్సం సృష్టించినట్లు వివరించారు. ఆసుపత్రి ఆవరణంతా రక్తసిక్తంగా మారిన దృశ్యాలు చేసామన్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి టూటౌన్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లువివరించారు. దాడులకు పాల్పడిన వారు వచ్చిన ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు.కేసు విచారిస్తున్నామని వాస్తవాలు వెల్లడి కావాల్సి ఉందన్నారు.

కపిలతీర్థం కూడలిలో కత్తితో సైకో వీరంగం

-దాడిలో ఒకరు మృతి,మరో ఇద్దరికి గాయాలు

తిరుపతి,జూలై 7ప్రభాతవార్త: శివనామస్మరణతో మారుమోగే ...నిత్యం యాత్రికులతో, భక్తులతో వాహనాలతో రద్దీగా ఉండే తిరుపతి కపిలతీర్థం నందివిగ్రహం కూడలిలో సోమవారం ఉదయం ఓ సైకో (40)చేతిలో కర్రలు, కత్తిపట్టుకుని వీరంగం చేశాడు. ఉన్నఫళంగా సైకో అక్కడ ఫుట్‌పాత్‌పై కూర్చున్న వారిపై, కపిలతీర్థం గేట్‌ముందు ఉన్న వారిపై దాడికి దిగడంతో శేఖర్(55)మృతి చెందాడు. మరో ఇద్దరు కపిలతీర్థం పార్కింగ్‌లో పనిచేసే సుబ్రమణ్యం,కల్పనకు గాయాలయ్యాయి. దాదాపుగంటసేపు సైకో ఆ ప్రాంతంలో వీరంగం చేయడంతో కనిపించిన వారిపై దాడికి దిగాడు. స్థానికులు పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీస్, అలిపిరి పోలీసులు అక్కడకు చేరుకుని సైకోను వల సాయంతో అదుపులోకి తీసుకున్నారు.జనం పరుగులుతీశారు. సైకో తమిళనాడు వాసిగా తేల్చారు. తీవ్రంగా గాయపడిన కల్పన,సుబ్రమణ్యంను రుయాకు తరలించారు. ఉదయం వేళ ఆలయానికి వచ్చే భక్తులు సైకో వీరంగంతో అక్కడ ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలియని భయానకపరిస్థితి ఏర్పడింది. సైకోను అలిపిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

చీకల చేనులో మంత్రి పర్యటన

సదుం, జులై 7, ప్రభాతవార్త

సదుం మండలం బూరగ మంద పంచాయతీ చీకలచేను గ్రామం నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోమవారం పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డికి పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా బాబురెడ్డిలకు గజ మాలలు, మంగళ హారతులు, మంగళ వాయిద్యాలు, పిల్లంగట్లతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని అప్పటికప్పుడు సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, ఇర్షాద్, వసంత కుమార్, పవన్ కుమార్ రెడ్డి, వెంకటేష్, రఘునాథరెడ్డి, ముని రెడ్డి, రాజారెడ్డి, జోగా విశ్వనాథరెడ్డి, నరసింహులు, వివిధ శాఖల అధికారులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరేడు ఉద్యమం రైతులకు స్ఫూర్తిదాయకం

బోడెకు రైతు మహిళలు అభినందన

పుంగనూరు, జూలై 7 ప్రభాతవార్త

కరేడు రైతుల ఉద్యమాన్ని ముందుండి నడిపించి రాష్ట్రంలో రైతు కుటుంబాలకు బోడె రామచంద్ర యాదవ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని రైతు కుటుంబాల మహిళలు అన్నారు. బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌కు రైతులు, మహిళలు పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. కరేడు భూముల సమస్యపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడి రైతులకు మద్దతుగా పోరాటం చేసిన నాయకుడిగా రామచంద్ర యాదవ్‌ను కొనియాడారు. ప్రభుత్వం తీసుకున్న అన్యాయ నిర్ణయాన్ని మార్చే వరకు రైతులకు న్యాయం జరిగేలా ఉద్యమం కొనసాగిస్తానని ఆయన హామీఇచ్చారు. రైతులు, మహిళలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

ప్రజాసమస్యలపై సిఎం అడుగుతుంటారు.. అధికారులు జాగ్రత్త - కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, జూలై 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం శ్రద్ధ చూపాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం కుప్పం మండల కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు 41 వినతిపత్రాలను పి.డి.కి అందజేశారు. అనంతరం ఆయన అధికారులనుద్దేశించి ప్రసంగించారు. ఇటీవల సిఎం చంద్రబాబునాయుడు కూడా కుప్పంలో అధికారులు సక్రమంగా పనిచేస్తున్నారా?లేదా ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారా అని అడిగారన్నారు. ప్రజలనుంచి అందుతున్న ఫిర్యాదులపై అధికారులు రోజుకు ఓ గంట సమయం కేటాయించి అది పరిష్కారం అవుతుందా?కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలన్నారు. సాధ్యమైన వాటిని త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. నిర్ణీత సమయంలోలోగా ప్రజలకు సమస్య ఏస్థాయిలో ఉన్నదో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చిట్టిబాబు, డిఇలు పురుషోత్తం, గురవారెడ్డి, సుబ్రమణ్యం, ప్రభాకర్, హిమ్మత్‌సాగర్, వెటర్నరీ ఎడి రెడ్డికుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు జరిపితే కఠిన చర్యలు - ఆర్డీఓ

కుప్పం, జూలై 7 ప్రభాతవార్త

ఎవరైనా లింగనిర్ధారణ పరీక్షలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులురాజు హెచ్చరించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో పిసిపిఎన్డీటి చట్టంఅమలుపై ఎల్‌డి ఎల్ ఎంఎంఎ ఎమరియు ఎస్‌డిఎల్ఎసి సంయుక్త సమావేశంను డిడిఎంహెచ్ఓ గంగాదేవి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కుప్పం డివిజన్‌లో లింగనిష్పత్తి 896/1000గా ఉందని ఇది ఆందోళనకరఅంశమన్నారు. లింగనిష్పత్తి సమానంగా ఉండాలంటే గర్భస్రా వాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి దృష్టి సారించాలన్నారు. కుప్పం నుంచి తమిళనాడుకు గర్భిణులు వెళ్లే అవకాశం ఉండడంతో వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గర్భనిరోధక బిళ్లలు అందించే ఆర్ఎంపి,పిఎంపిలపై మెడికల్, ఐసిడిఎస్, పోలీసు విభాగాలు నిఘా పెట్టాలని నిర్ణయించారు. లింగ నిర్ధారణ చేసే వారి వివరాలు సమాచారం అందిస్తే 1లక్ష రూపాయల బహుమతిని జిల్లా కలెక్టర్ ప్రకటించారన్నారు. పిహెచ్‌సి వైద్యులు గర్భిణులకు పిసిపిఎన్డీటి చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు బాల్యవివాహాల నిరోధంపై ప్రచారం కలిగించాలన్నారు. సమావేశంలో డిఎస్పీ పార్థసారథి, వైద్యాధికారులు, ఎన్జీఓ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి..సంక్షేమం సిఎం చంద్రబాబుకు రెండుకళ్లు - మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్

కుప్పం, జూలై 7 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబునాయుడుకు రెండుకళ్లు అని మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు, కడ సభ్యుడు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధి 13వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ది కలిగించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కె.కన్నన్, కో క్లస్టర్ ఇన్‌చార్జ్ తిరుమగళ్, యూనిట్ ఇన్‌చార్జ్ అప్పు, టిఎన్ఎస్ఎఫ్ మునెప్ప, నేతలు అన్సర్, కృష్ణన్, వరదరాజులు, హరినాథ్‌గౌడ్, సురేష్, మురళి, భరత్, లోకేష్ పాల్గొన్నారు.

ఘనంగా మహాభారత యజ్ఞం ప్రారంభం

సదుం, జులై 7, ప్రభాతవార్త

సదుం మండల కేంద్రానికి సమీపాన ఉన్న బట్టువారిపల్లి కావమ్మ గుడి ప్రాంగణంలో పెద్దిరెడ్డి భాస్కర రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాభారత యజ్ఞం కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హోమ గుండాన్ని నిర్వహించారు ధర్మరాజు ఆలయంలో పాండవుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. మహాభారతం ప్రారంభ సూచికగా ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మహాభారత కావ్యాన్ని జ్యోత్స్న భాగవతార్చే 18 రోజులు హరికథ చెప్పనున్నారు. పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మండల వైసీపీ మాజీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, సర్పంచ్లు ఉషారాణి శ్రీనివాసరెడ్డి,వెంకటరమణ, బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, జిల్లా కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి మల్లెడ్డి, చిన్న రమణ, మోహన్ రెడ్డి, శంకర, రామాంజులు, మనోజ్ కుమార్, పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం

కాణిపాకం, జూలై 7 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తుడు మంగళవారం లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు బెంగుళూరుకు చెందిన గోపాల్‌రెడ్డి అనే భక్తుడు ఈపథకానికి 1,00.005 విరాళంగా అందజేశారు. ఈమొతాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలసి టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవికు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

మృత్యంజయుని ఆలయానికి పోటెత్తిన భక్తజనం

చౌడేపల్లి, జూలై 7 ప్రభాతవార్త

అభిషేక ప్రియుడు చౌడేపల్లి మృత్యుంజయేశ్వరస్వామి ఆలయానికి భక్త జనం పోటెత్తింది. ఉదయాన్నే ప్రధానార్చకులు రాజశేఖర్‌దీక్షితులు, కుమారస్వామి, మహేష్‌స్వామిలు పరమ శివుడికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాష్ట్రం నలు మూలల నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పార్వతీ, పరమేశ్వరుల అభిషేకం, అర్చనాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారందరికీ పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

తల్లి తండ్రులపై ఫీజుల భారం

పాకాల, జులై 7, ప్రభాతవార్త

పాకాల మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పుస్తకాల భారంతో నిత్యం నలిగిపోతున్నారు అని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి వెంకటాద్రి నాయుడు విమర్శించారు. 45 నిమిషాల నిడివి కలిగిన ఒక పీరియడ్‌లో మూడు నుంచి నాలుగు పుస్తకాలు తిరగేయడం ఎంతవరకు సమంజసం అని తల్లిదం డ్రులు వాపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలలను ఒక్కో విద్యార్థి నుండి వర్క్ బుక్కుల కొరకు మాత్రమే రెండున్నర వేల నుంచి నాలుగున్నర వేల వరకు వసూలు చేస్తున్నారు. టెక్స్ట్ బుక్కులు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, డైరీ, లంచ్ బాక్స్ అంటూ పిల్లలపై బరువు పెంచడంతో పిల్లలు ఆ బరువు మోయలేకపోతున్నారు. ఒకవైపు ప్రభుత్వం పుస్తకాల బరువు తగ్గించింది అంటున్నా పాకాల మండలం లో మాత్రం ఆచరణలో సాధ్యం కావడం లేదు. ఇక మండలంలోని విద్యాశాఖ మాత్రం ప్రకటనలకే పరిమితమైంది అనటంలో ఆశ్చర్యం కలగక మానదు. నిభందనలు పాటించని ఏ ఒక్క ప్రైవేటు ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకున్నట్టుగాని పిల్లల పై బుక్కుల భారం తగ్గించిన్నట్టు గాని దాఖలాలే లేవు అని తల్లిదండ్రులు అంటున్నారు.

గణనాధుని దర్శించుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే

కాణిపాకం, జూలై 7 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు ఆదివారం రాత్రి కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగ జాతర వేడుకలు

పాకాల, జులై 7, ప్రభాతవార్త

పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పరిధిలోని మొరవపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ధనుమకొండ గంగమ్మ ఆలయంలో ఘనంగా గంగమ్మ జాతరను నిర్వహించారు. గంగమ్మ జాతరలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తదుపరి గంగ జాతరకు విచ్చేసిన ప్రజలను, భక్తులను ఆప్యాయంగా పలకరించిన నాని. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌కు గురై ఎల్ఐసి ఉద్యోగి మృతి

కుప్పం, జూలై 7 ప్రభాతవార్త

బాత్రూమ్‌లో విద్యుత్‌షాక్ తగిలి ఓ ఎల్ఐసి ఉద్యోగి మృతి చెందిన సంఘటన సోమవారం కుప్పం పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. ప్రకాశం జిల్లాకు చెందిన వెంకటేష్ (29) అనే వ్యక్తి ఎల్ఐసిలో డెవలప్‌మెంట్ ఆఫీసరుగా పనిచేస్తున్నాడు. ఇతను పట్టణంలోని ప్రకాశం రోడ్డులో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో అతని ఇంటి బాత్రూమ్‌లో నీటిని కాచేందుకు హీటర్ ఆన్ చేసి ఉంచి నీటిని తీసే ప్రయత్నంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. కొంత సేపటి తర్వాత అతని స్నేహితుడైన ఓ ఉపాధ్యాయుడు వెంకటేష్‌ను ఫోన్ చేయగా అతను రిసీవ్ చేయకపోవడంతో అనుమానం వచ్చి ఇంట్లో చూడగా వెంకటేష్ మృతి చెంది ఉండాడన్నారు. మృతదేహాన్ని కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించి మృతుడి కుటుంబీకులకు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

శాంతిపురం, జూలై 7 ప్రభాతవార్త

మండలంలోని నల్లరాళ్లపల్లికి చెందిన జయరాంరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన మూడు లక్షల చెక్కును సోమవారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు ఉదయ్‌కుమార్, జనార్ధనరెడ్డి, రమేష్, నాగరాజు, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి..సంక్షేమాలు ప్రజల్లో తీసుకెళ్లాలి

రామకుప్పం, జూలై 7 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని రాష్ట్ర నేత మునస్వామి, మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి కోరారు. సోమవారం రామకుప్పంలో పార్టీ శ్రేణులకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఏడాది పాలనలో చేసిన కార్యక్రమాలు, హామీల అమలు ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో నేతలు నరసింహులు, చిన్నికృష్ణ, రామూర్తి, గంట్లప్పగౌడు, గుర్రప్ప, వెంకటరామేగౌడు, రఘు, రఫీ, రవిరెడ్డి, నాగభూషణం, వెంకటరమణ, కామరాజు నాయక్, పెరుమాళ్, విజయకుమార్‌రెడ్డి, అవినాష్, బాలరాజు, మంజునాథ్ పాల్గొన్నారు. అంతకుముందు మహిళలకు చేతివృత్తి పనిముట్లను పంపిణీ చేశారు.

ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన విద్యాశాఖాధికారులు

కల్లూరు, జూలై 7 ప్రభాతవార్త

పులిచెర్ల మండలంలోని ఎల్లంకివారిపల్లె ఆదర్శ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారులు సిద్ధరామయ్య, తాతయ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాలలో 65 మంది విద్యార్థులు, విద్యనభ్యసిస్తున్నారని ఈ సంవత్సరం కొత్తగా 47 మంది విద్యా ర్థులు చేరారు. పాఠశాలలో విశాలమైన గదులు ఆటస్థలం వుందన్నారు. అలాగే ఆంగ్లమాధ్యమాల్లో విద్యాభోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎస్ఆర్‌కెవిఎం కిట్, మెటీరియల్ అందజేసామన్నారు. పాఠశాలలో 65 మంది విద్యార్థులను చేర్పించిన ప్రధానోపాధ్యాయులు జి. రవి, ఉపాధ్యాయులు వెంకటయ్య, మహమ్మద్ రఫి, లక్ష్మిదేవిలను అభినందించారు.

హాస్టల్ గదులను నాణ్యతతో నిర్మించాలి

బాణావతి మునేంద్ర నాయక్

పుంగనూరు, జూలై 7 ప్రభాతవార్త

విద్యార్థుల వసతి గదులను నాణ్యతతో సకాలంలో నిర్మించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ బాలురు, బాలిక మరియు గిరిజన సంక్షేమ శాఖ కాలేజ్ హాస్టల్ నందు పను లను సోమవారం అయినా పరిశీలించారు. బాలికల హాస్టల్, బాలుర హాస్టల్ మరియు కాలేజ్ హాస్టల్ పనులను కలెక్టర్ ఆదేశాల మేరకు పర్యవేక్షించారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 13 కోట్ల రూపాయలు హాస్టల్ రీ మోడలింగ్ కొరకు పనులు కేటాయించారని వీటిని నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. హాస్టల్ పన్నులలో నాణ్యతని పరిశీలించడం, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను తెలుసుకున్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆయుబ్ ఖాన్, ఏ టి డబ్ల్యూ ఓ శ్రీరాములు నాయక్, ఏ. ఈ, అధికారులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎమ్మార్పీఎస్ జెండా

చౌడేపల్లి, జూలై 7 ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జీ పగడాల గోవిందు, ముత్యాల వెంకట్రమణ ఆధ్వర్యంలో పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరులో మల్లికార్జున అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. జన్మదిన కేక్‌కు కట్ చేసి పంచిపెట్టారు. నాయకులు రెడ్డెన్న, శేఖర్, సుబ్రమణ్యం, గంగులప్ప, బుజ్జన్న, వెంకటేష్, లోకేష్, గణేష్, నరసింహులు, అలివేలు, గాయత్రి, సునీత, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంత మంచి ప్రభుత్వం కలకాలం నిలవాలి

దేశం నాయకుడు మాధవరెడ్డి

పుంగనూరు రూరల్, జూలై 7 ప్రభాతవార్త

ఐదేళ్లపాటు దారుణం పరిపాలన తర్వాత ఏర్పడిన కూటమి ప్రభుత్వం కలకాలం వర్ధిల్లాలని దేశం నాయకుడు మాధవరెడ్డి అన్నారు. మండలం మాగాండ్లపల్లి పంచాయితీలో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితంగా పరిష్కరించేందుకు తన పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయితీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివయ్యకు ఘనంగా సోమవారం పూజలు

పుంగనూరు రూరల్, జూలై 7, ప్రభాతవార్త

నెక్కొంది కొండపై కొలువైన ప్రసిద్ధ శ్రీ ప్రసన్న పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, ఫల పంచామృతాభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం అంతటా భక్తిశ్రద్ధలు వెల్లివిరిచాయి. విశేష పూజల అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రాంగణం జపఘోషణలతో మార్మోగింది. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆయుర్వేదమే అద్భుతమైన వైద్యం

పుంగనూరు రూరల్, జూలై 7, ప్రభాతవార్త

ఆయుర్వేదమే మనిషికి అద్భుతమైన వైద్యమని దీని ద్వారానే మనిషి వందేళ్లు పటిష్టంగా జీవించవచ్చని విశ్రాంత బ్యాంకు మేనేజర్ ముని వెంకటప్ప అన్నారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం ఉచిత ఆయుర్వేదిక్ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయుర్వేద వైద్యులు దివ్య, దీప్తిలు వివిధ జబ్బులతో శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య చికిత్సలు అందించారు. తరువాత ఉచితంగా ఆయుర్వేదిక్ మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేదం కేవలం లక్షణాలను మాత్రమే కాకుండా, వ్యాధిని నివారించడం, నయం చేస్తుందని డాక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులు వైద్య చికిత్సలు నిర్వహించుకున్నారు.

విజయవాడకు వందేభారత్ రైలుకై ఎజిఎంకు వినతి

కుప్పంరూరల్, జూలై 7 ప్రభాతవార్త

బెంగళూరు నుంచి కుప్పం మీదుగా విజయవాడ వరకు వందేభారత్ రైలు ఏర్పాటుచేయాలని కుప్పం బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్ సోమవారం రైల్వే ఎజిఎంను కోరారు. సోమవారం రైల్వే ఎజిఎం కుప్పం రైల్వేస్టేషన్‌కు విచ్చేయగా ఆయన్ను కలసి రైలు ఏర్పాటుపై కోరారు. అలాగే పలు రైల్వే సమస్యలు ఎజిఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

పెన్షనర్లకు ఉచిత మధుమేహ పరీక్ష శిబిరం

కుప్పంరూరల్, జూలై 7 ప్రభాతవార్త

కుప్పం ఎన్జీఓ భవనంలో ఈనెల 10వతేది పెన్షనర్లకు ఉచిత మధుమేహ పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిజి సెల్వం, గణేష్ పిళ్లై తెలిపారు. పెన్షనర్లు, వారి కుటుంబీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పవన్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కృపాలక్ష్మీపై క్రిమినల్ కేసు

పాలసముద్రం, జులై 7 ప్రభాతవార్త:

డిప్యుటీ సిఎం పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వాఖ్యలు చేసిన జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ కృపాలక్ష్మీపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జిడినెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జీ, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్నా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డాక్టర్ యుగంధర్ పొన్నా ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాలసముద్రం ఎఎస్ఐని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం జనసేన అధ్యక్షుడు లతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు జవాద్‌ఆలీ, సీనియర్ నాయకులు షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

పిల్లలతో పాటు వార్డెన్లు భోజనం చేయాలి!

కనీస మౌళిక సదుపాయాలుండాలి : ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి

తొట్టంబేడు,జూలై 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని రెండు ప్రభుత్వ వసతి గృహాల్లో ఒకే నెలలో విద్యార్థులు కల్తీఆహారంతో అస్వస్థతకు గురయ్యారు. ఇలా ఎందుకు జరుగుతుందో వార్డెన్లు సమీక్షించుకోవాలని శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి ఆర్‌డిఓ కార్యాలయంలో సాంఘీక సంక్షేమ హాస్టళ్ళవెల్ఫేర్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఒక చోట ఇడ్లిలు తిని 16 మంది ఆసుపత్రి పాలయ్యారు. మరో చోట ఏమో ఉప్మాలో జెర్రి రావటం శోచనీయం అన్నారు. రెండు చోట్లా అల్పాహారం తయారిలోనే లోపాలు బహిర్గతమయ్యాయన్నారు. ఇలా ఎందుకు జరుగుతుంది. ఇక మీదట ప్రతి వార్డెన్ పిల్లలతో పాటు భోజనం చేయాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్నభోజనం మెనుప్రకారం ఇవ్వాలని నాణ్యతను రోజూ పరిశీలించుకోవాలన్నారు. ఇక భోజనాల తయారి చేసే వారిని జవాబుదారితనంతో వ్యవహరించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ మంచినీటి

తిరుపతి డివిజన్

కృష్ణయ్య మృతి బాధాకరం : ఎమ్మెల్యే

రామచంద్రాపురం, జూలై 7 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగరాజు తండ్రి కృష్ణయ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సోమవారం నెత్తకుప్పంలో కృష్ణయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌటిల్య విద్యార్థులకు ఎన్ ఎల్ యూ అడ్మిషన్స్

తిరుపతిరూరల్, జూలై 7 ప్రభాతవార్త: ముత్యాలరెడ్డిపల్లి కూడలిలో ఉన్న కౌటిల్య ఇన్‌స్టిట్యూషన్ సంస్థకు చెందిన విద్యార్థులు వైజాగ్‌లోని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అందించే దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీలో అడ్మిషన్స్ సాధించినట్లు కౌటిల్య సంస్థ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఇంటర్మీ డియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇండియాలోని 26 ప్రముఖ కేంద్ర ప్రభుత్వ జాతీయ న్యాయ విద్య విశ్వవిద్యాలయాలలో బి.ఏ.ఎల్.ఎల్.బి న్యాయ విద్యను అభ్యసించవచ్చునని తెలిపారు. కౌటిల్య డైరెక్టన్ శ్రీధర్ మాట్లాడుతూ కౌటిల్య క్లాట్ కోచింగ్ ద్వారా గత 8సంవత్సరాల కాలంలో ఇంటర్ విద్యార్థులు అనేక జాతీయ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. క్లాట్ పరీక్షలకు సంబంధించి ఉచిత గైడెన్స్ కోసం 9698123456 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రజా సంక్షేమమే సుధీరన్న లక్ష్యం: గాలి చలపతి

తొట్టంబేడు,జూలై 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పరిపాలన సాగిస్తు న్నారని రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గాలి చలపతి నాయుడు అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం పెన్నల పాడు గ్రామం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మాలను పార్టీ అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు ఇంటింటికి ప్రభుత్వ పథకాలను అనే కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో చలపతి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంను పరిపాలించిన వైకాపా నాయకులు అప్పుల ఆంధ్రాగా మార్చారన్నారు. సకాలంలో ఉద్యోగులకు జీతాల్లేదు. పెన్షనర్లకు ఒకటవ తేది పెన్షన్లు ఇచ్చేది లేదు. కానీ ఏడాదిగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో రావిళ్ల మునిరాజా నాయుడుతో పాటు గాలి చలపతి నాయుడు, జయచంద్ర నాయుడు, లెక్కల మురళినాయుడు,క్లస్టర్ ఇన్‌చార్జి కొన్నలి రమేష్,బూత్ ఇన్‌చార్జి చెంచయ్య, మెరిమి సుబ్రమణ్యం, రాజేష్, మస్తాన్‌నాయుడు, వేణుగోపాల్ నాయుడు, సింగమాల భాస్కర్ కమల్ కుమార్, బోనుపల్లి రామానాయుడు చోడవరం ఎర్రయ్య, సుశేఖర్‌నాయుడు, చలపతి,పూడి శేషమనాయుడు నెలబల్లి సునీల్, గున్నయ్య, కనపర్తి శంకర్ నాయుడు, జయరామయ్య, కనపర్తి వాసు నాయుడు, విజయ్ నాయుడు, బోనుపల్లి రాజేంద్ర, రమణారెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతమే చంద్రన్న లక్ష్యం

శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త : రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా పథకాలు రూపొందిస్తు న్నారని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్‌రావు అన్నారు.సోమవారం పట్టణంలోని 52వ బూత్ పరిధిలో తొలిఅడుగు కార్యక్రమాలను నిర్వహించారు. వార్డులో మహిళల ను సమావేశ పరచి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందులో మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను గురించి వివరించారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకుడు లక్కమనేని మధుబాబు, కన్వీనర్ గాజుల భగత్ బిసి నాయకులు మిన్నల రవి, పేట బాలాజిరెడ్డి, మునిరాజాయాదవ్, వజ్రం కిషోర్, తీర్థం వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, పద్మజ,చాంద్‌బాషా,నారాయణ,దేవరాజ్‌లు పాల్గొన్నారు.

సుసంపన్న మండలం ఏర్పేడు

శ్రీకాళహస్తిరూరల్,జూలై 7 ప్రభాతవార్త: నాడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఏర్పేడు మండలాన్ని విద్యా,వైద్యరంగాల్లో ముందడుగు వేయటానికి పరిశ్రమలను తీసుకురాగా విద్యాపరంగా తీర్చిదిద్దుటకు జాతీయ విద్యా సంస్థలు ఐఐటి, ఐసర్‌లను సాధించగా నేడు పారిశ్రామీకరణతో ఆయన తనయుడు సుధీర్‌రెడ్డి శాసనసభ్యుడుగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేదిశలో అడుగులు వేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు అన్నారు. సోమవారం మండలం లోని కొత్త వీరాపురం పంచాయతీలో సుపరిపాలనలోతొలి అడుగు కార్యక్రమాలను నిర్వహించారు. ఏడాది కూటమి పాలనలో వీరాపురం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్‌పిటిసి పేరం ధనంజయులు నాయుడు రెడ్డివారి గురువారెడ్డి, పున్నారావు, బత్తల గిరినాయుడు శివశంకర్‌రెడ్డి సూరినాయుడు, మహేష్‌రెడ్డి మురుగయ్య, సుబ్రమణ్యం, రాచేటి సుబ్రమణ్యం గుణాయాదవ్, మున్యెయ్య, హంస, గౌరీ,కృష్ణవేణి దొరస్వామి,దినకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత శిబిరం

శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ధర్మరాజుల స్వామి తిరునాళ్ళు సందర్భంగా అగ్నిగుండం సందర్భంగా శ్రీకాళహస్తిలోని ప్రముఖ దంత వైద్య నిపుణులు, రోటేరియన్ సామాజికకర్త డాక్టర్ లక్ష్మీనారాయణ తన సిబ్బందితో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. శిబిరాన్ని డెప్యూటి ఇఓఎన్ ఆర్‌కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు ఎఇఓ హేమామాలిని, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యలతో పాటు డాక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు జరిపారు.

శ్రీరామ కళాశాలని సందర్శించిన ఈఎన్‌హెచ్

తిరుపతి విద్య, జూలై 7 ప్రభాతవార్త : స్థానిక కరకంబాడి రోడ్ లో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్‌ని హైద్రాబాద్‌కి చెందిన ఈ ఎన్ హెచ్ అనే బహుళజాతి కంపెనీ ప్రతినిధులు రామ సుబ్రమణ్య, ప్రేమలత సోమవారం సందర్శించారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి సంవత్స రం కళాశాలలో తమ కంపెనీ ప్రాంగణ ఎంపికలు జరిపి విద్యార్థులకు ప్లేస్మెంట్ అవకాశం కలిపిస్తు న్నాము అని,కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఉన్నాయి అని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మన్నెం.అరవిందు కుమార్‌రెడ్డి ప్రతినిధులను శాలువా, ప్రతిమతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి,డైరెక్టర్ మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె. జయచంద్ర, ప్లేస్మెంట్ ఆఫీసర్ టి.విష్ణువర్ధన్ రెడ్డి,విద్యార్థులు పాల్గోనారు.

రేషన్ దుకాణంపై విజిలెన్స్‌దాడులు

-నిల్వకన్నా అధికంగా ఉన్నట్లు గుర్తింపు

తిరుపతి,జూలై 7ప్రభాతవార్త : ప్రేజలకు లబ్ధిదారులకు సక్రమంగా ప్రభుత్వ పంపిణీ చేసే ఆహారపదార్థాలను అందిం చాల్సిన రేషన్‌దుకాణంలోఅక్రమాలతో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేశారు. అందిన ఫిర్యాదులతో సోమవారం ఉదయం తిరుపతిలోని చౌకదుకాణం 16పై విజిలెన్స్ ఎస్పీ కరీముల్లాషరీఫ్, సిఎస్‌డి బి.గంగయ్య సిబ్బందితో 16వనంబర్ రేషన్‌షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో లబ్ధిదారులకు అందించాల్సిన స్టాక్ ఉచిత బియ్యం 430 కిలోలు, చక్కెర 106 కిలోలు అధికంగా ఉండటాన్ని గుర్తించారు. దుకాణం డీలర్ గుణసుందరి పేరున ఉన్నా వినోద్‌కుమార్ నిర్వహిస్తున్నాడు. అక్రమాలకు పాల్పడినట్లు తెలియడంలో తదుపరి చర్యలకు విఆర్‌ఓకు స్వాదీనం చేశారు. రేషన్‌దుకాణాల్లో ప్రభుత్వం నిబంధనల మేరకు లబ్ధిదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని సిఎస్‌డి గంగయ్య తెలిపారు.

భక్తులకు సేవలు సులభతరం చేయండి

-కౌంటర్‌ల తనిఖీల్లో ఈఓ శ్యామలరావు

తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తుల రద్దీ పెరిగిన సమయంలో సేవలను సులభంగా అందించాలని టిటిడి ఈఓశ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో లడ్డూవితరణశాలతోబాటు ఆలయానికి ఎదురుగా ఉన్న బంగారు. వెండి డాలర్ల విక్రయాలు కేంద్రాన్ని, అగరబత్తీలు, పుస్తకవిక్రయ కేంద్రాన్ని ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవితో కలసి తనిఖీ చేశారు. ఇక్కడ సిబ్బంది భక్తులకు అందిస్తున్న సేవలు గమనించారు. మెరుగ్గా సేవలందించాలని ఆదేశించారు. పుష్కరిణి వద్ద స్నానాలాచరించే భక్తుల భద్రతను గమనించారు

రూ.1.3కోట్లుతో...8 కౌంటర్లు ఏర్పాటు

-టెండర్లు స్వీకరణకు 23 చివరి తేది

శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు చేస్తున్న సంస్కరణల్లో భాగంగా ఆలయం నాలుగుగోడల లోపల ఎలాంటి కౌంటర్లు లేకుండా చేయటానికి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఇఓ డి.బాపిరెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆలయ ప్రాకారం లోపల అడుగు పెడితే ఎలాంటి టిక్కెట్లు గొడవ లేకుండా, రెండవ గోపురం పక్కనే ఓ సెల్లార్‌లా ఏర్పాటుకు రూ.1.3 కోట్లుతో ప్రతిపాదనలు రూపొందించారు. ఈ ప్రతిపాదనలకు కమిషనర్ కార్యాలయం నుంచి గ్రీన్ సిగ్నల్‌తో, టెండర్లు పిలవటానికి సిద్ధం చేశారు. ఈ నెల 23న టెండర్లు సమర్పించుటకు చివరి తేదీగా నిర్ణయించారు. ఓ వైపు క్యూలైన్ల మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే భక్తులు, హోమాలు జరుపుకునే భక్తులతో రద్దీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అక్కడే టిక్కెట్టు కౌంటర్లంటే గందరగోళంగా ఉందని, ఈ సమస్యను గుర్తించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఈ గందరగోళాన్ని భక్తులకు తప్పించుటకు కౌంటర్లన్నీ బయట పెట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో మహాశివరాత్రికి ముందే ప్రయోగాత్మకంగా ఒకటి,రెండవ గోపురాల మధ్య పెద్ద షెడ్లు నిర్మించారు. ఇక్కడ శివరాత్రి టిక్కెట్లు కౌంటర్లు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శాశ్వతంగా ఇక్కడ కౌంటర్లు ఏర్పాటుకు నిర్ణయించారు. ఇందుకు రూ.1.3కోట్లతో 8కౌంటర్లు ఏర్పాటుకు సిద్ధం చేసారు.

ఎవరైనా రెండవ గోపురం నుంచి ప్రవేశించాల్సిందే!

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రస్తుతం నాలుగుగోపురాల లోపల కౌంటర్లు ఉన్నాయి. దాంతో భక్తులకు ఇబ్బందికరంగా మారడంతో, ప్రస్తుతం 4వ గోపురం నుంచి ప్రవేశిస్తున్నారు. దాంతో లోపలకు వచ్చే వారు,బయటకు వెళ్ళే వారితో రద్దీ రద్దీగా ఉండంతో, ఈ సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. రాబోవు రోజుల్లో ఒకటి రెండవ గోపురాల మధ్య కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా సరే రాబోవు రోజుల్లో రెండవ గోపురం నుంచి ప్రవేశించాల్సిందే.

పెరుమాళ్ళపల్లి రెవెన్యూ సరిహద్దులను గుర్తించండి

- టిడిపి నాయకులు సాకేత్, సోమశేఖర్‌రెడ్డి

తిరుపతిరూరల్, జూలై 7 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం పెరుమాళ్ళ పల్లి గ్రామ పంచాయతీ భూ సరిహద్దులు సక్రమంగా లేనం దున స్టాంప్ డ్యూటీని కోల్పోతున్నామని పెరు మాళ్ళపల్లి టిడిపి అధ్యక్షుడు సాకేత్, సోమశేఖం రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేసారు. పంచాయతీకి భూ సరిహ ద్దులు సక్రమంగా లేనందున పంచాయతీకి వచ్చే స్టాంప్ డ్యూటీ ద్వారా వచ్చే ఆదాయన్ని కోల్పోతున్నామని తెలిపారు. ఈ మేరకు సోమవారం తిరుపతిరూరల్ ఎంపిడిఓ రామచంద్రను కలిసి, ఏవిధంగా పంచాయతీ ఆదాయాన్ని కోల్పోతుందో వివరించారు. గతంలో పాలన సౌలభ్యం కోసం పుదిపట్ల గ్రామ పంచాయతీ నుండి పెరుమాళ్ళపల్లి గ్రామ పంచాయతీని ఏర్పాటు చేసారని, కానీ భూ సరిహద్దులు సక్రంగా విభజన జరగకపోవడం వలన రిజిస్ట్రేషన్స్ ద్వారా ఆయా పంచాయతీలకు వచ్చే స్టాంప్ డ్యూటీ పెరుమాళ్ళపల్లి పంచాయతీకి కాకుండా పక్క పంచాయతీ పుదిపట్లకు చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ దయసాగర్, పెరుమాళ్ళపల్లి టిడిపి నాయకులు జీవన్‌కుమార్, పవన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తిరుపతి రవాణ,జూలై 7ప్రభాతవార్త: సామాజిక వేత్త వేంపల్లి వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థం పేదలకు ఆయన కుటుంబం అన్నదానం చేసింది. సోమవారం మధ్యాహ్నం ఎస్వీయూ ప్రాంతంలో వేంపల్లి ఉమాదేవిరెడ్డి, వేంపల్లి హన్సికారెడ్డి, గ్రేస్‌రెడ్డి కలసి పేదల ఆకలిని తీర్చారు. ఆయన పేదల సేవలోనే తరించారని, పేదలకు అభాగ్యులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు

విశ్రాంత కార్మిక నేత విజయ్‌కు ఘనసత్కారం

రేణిగుంట జూలై 7 ప్రభాతవార్త : రేణిగుంట సిఆర్ఎస్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన అనంతరం విశ్రాంత ఉద్యోగుల సేవ చేస్తూ సిఆర్ఎస్ పెన్షనర్స్ అసోసి యేషన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న విజయకుమార్‌ను సికింద్రాబాద్ ఎన్సిసిపి నేషనల్ కోఆర్డినేషన్ అసోసియేషన్, ఏఐఆర్ఎఫ్ నేతలు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇరు రైల్వే కార్మిక సంఘాలు జూలై నెల 9వ తేదీ జరిగే జనరల్ స్ట్రైక్ కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఆర్ఆర్ఎఫ్ అధ్యక్షులు శ్రీధర్, ఎన్సిసిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోమనాథ్ తదితర కార్మిక నేతలు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న టిడిపి నేత

రేణిగుంట జూలై 7 ప్రభాతవార్త : రేణిగుంట పట్టణానికి చెందిన టిడిపి ముస్లిం మైనార్టీ నేత నవాబ్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి స్ఫూర్తితో మానవత్వాన్ని చాటుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గర్భిణి స్త్రీని ఆదివారం అర్ధరాత్రి రేణిగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించి అక్కడున్న సిబ్బంది ద్వారా వైద్య సేవలు అందించేలా కృషి చేసి తల్లి బిడ్డ ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళితే మధ్యప్రదేశ్ చెందిన ఓ పేద కార్మికుడు ప్రసవ వేదనతో బాధపడుతున్న తన భార్యను పట్టణంలోని వివిధ ఆసుపత్రులకు తీసుకెళ్లాడు. ప్రతి చోట వేల రూపాయల్లో డబ్బులు కట్టమని అడగడంతో ఏమీ తోచని నిస్సహాయ స్థితిలో పడ్డాడు.రేణిగుంట టిడిపి ముస్లిం మైనార్టీ నాయకుడు నవాబ్ వెంటనే ఆ జంటను రేణిగుంట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తన సొంత ఖర్చులతో వాహనాన్ని ఏర్పాటుచేసి తీసుకెళ్లాడు. డ్యూటీలో ఉన్న సిబ్బందికి విషయం తెలియజేసి వైద్య సేవలు అందించాల్సిందిగా కోరారు. ఏమాత్రం ఆలస్యం అయి ఉంటే తల్లి బిడ్డ ప్రమాదం ఎదుర్కోవాల్సి వచ్చి ఉండేదని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. స్పందించిన జి.ఎన్.ఎం శోభ వెంటనే వైద్యాధి కారులకు సమాచారం ఇచ్చింది. వైద్యాధికారులు డాక్టర్ చక్రపాణి, డాక్టర్ జుబేర్ అహ్మద్, స్టాఫ్ నర్స్ మోహన సూచనల మేరకు ఏఎన్ఎం శోభ ఆ తల్లికి పురుడు పోసింది. ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. రాత్రి రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా వారిని ఆసుపత్రి వద్ద పరామర్శిం చారు. తమకోసం రాత్రంతా ఆసుపత్రి వద్ద ఉండి పరిస్థితులను సమీక్షించిన నవాబు, వైద్య సేవలు అందించిన ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, ముఖ్యంగా ఏఎన్ఎం శోభకు ధన్యవాదాలు తెలిపారు.

మహిళలకు ఉచిత సాంకేతిక శిక్షణ

రేణిగుంట జులై 7 ప్రభాతవార్త : రాస్ బాలాజీ బాలవికాస్ చైల్డ్ ఫండ్, జన శిక్షణ సంస్థాన్ సంయుక్తంగా రేణిగుంట మండలం ఎల్లమండ్యం గ్రామం నందు సోమవారం మహిళల సాధికారత కోసం ఉచితంగా టైలరింగ్, బ్యూటీషియన్, కారు ఆటో డ్రైవింగ్ కోర్సులను ప్రారంభించారు.సుమారు 20 మంది మహిళలకు టైలరింగ్ కిట్లను పంపిణీ చేశారు. కోర్సులు పూర్తి చేసిన వారికి ఎన్ ఎస్ బి సి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్, చైల్డ్ ఫండ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, కోఆర్డినేటర్ సుధాకర్, శిక్షకురాలు తేజవతి, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.
ఆర్జిటి3. మహిళలకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

స్వరాజ్ అభియాన్ పథకంపై ఒక రోజు శిక్షణ

విజయపురం, జూలై 7 ప్రభాతవార్త: మండల పరిధిలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకంపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రాజేంద్ర తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

9న ఐటీఐ కళాశాలలో జాబ్ మేళా

విజయపురం, జూలై 7 ప్రభాతవార్త: ఈ నెల 9వ తేదీ పన్నూరు సబ్‌స్టేషన్ వద్ద ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ బైరవుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు జాబ్‌మేళా కార్యక్రమానికి పలు కంపెనీలు హాజరుకానున్న నేపథ్యంలో ఆసక్తి కలిగిన యువతి, యువకులు జాబ్‌మేళా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. జాబ్‌మేళా కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్థులకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను తప్పక తీసుకురావాలన్నారు.

11న జాబ్‌మేళా

శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త : మహిళా డిగ్రీకళాశాల ఆవరణలో ఈ నెల 11న మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సోమవారం జిల్లా నైపుణ్యఅభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని శ్రీసిటి, ఈ ఎంసి క్లస్టర్,తిరుపతి,చెన్నైలోని 11 బహుళ జాతీయ కంపెనీల్లో 400 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నట్లు వివరించారు.పదవ తరగతి పాసైలేదా ఇంటర్‌మీడియట్,ఐటిఐ, డిగ్రీ,పిజి ఉత్తీర్ణత అయిన విద్యార్థులు అర్హులపి ఆయన వివరించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు రిజిస్ట్రేషన్ లింక్‌లో తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ఈ నెల 10వ తేది లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించారు.

ద్రౌపదమ్మ వసంతోత్సవం

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో జరుగుతున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వసంతోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తరువాత అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. సోమవారం ద్రౌపదమ్మ ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలో అంగరరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. ఆదివారం ఆలయం వద్ద అగ్నిగుండ ప్రవేశం తరువాత అమ్మవారిని అదే అలంకారంతో పట్టణంలో ఊరేగింపు జరపటం ఆనవాయితి. వధువుగా పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించు కొని మొక్కలు తీర్చుకున్నారు.ఈ నేపథ్యంలో ఆలయ ఇన్‌చార్జి లక్ష్మయ్య, సూపరింటెండెంట్ రవి సారధ్యంలో ఊరేగింపు జరిపారు.

జిల్లాలో 100శాతం హాజరు నమోదు

తిరుపతి విద్య, జూలై 7 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా విద్యాశాఖ 2025-26 విద్యా సంవత్స రంలో మొట్ట మొదటిసారిగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు 100 శాతం నమోదు కావడం గర్వకారణమైన అంశంగా నిలిచింది.ఇది జిల్లా విద్యారంగ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా పరిగణించబడుతోంది.ఈ అపూర్వ విజయం సాదించడానికి ప్రేరణగా నిలిచిన విజయ రామ రాజు,రీజినల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్ వారి మార్గనిర్దేశన,శ్రద్ధకు జిల్లా విద్యాశాఖ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.గౌరీ శంకర్ రావు,ఫేసియల్ అటెండెన్స్ నోడల్ ఆఫీసర్ జి.సురేష్ అభినందనలు తెలియజేశారు.

డేటీ ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణ

తిరుపతి విద్య, జూలై 7 ప్రభాతవార్త : ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో డొమెస్టిక్ డెటా ఎంట్రీ ఆపరేటర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటీవ్ కోర్సులో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు కార్యాలయ అధికారి టి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 14వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్తో పాటు మరిన్ని వివరాలకోసం 9533889902 నంబర్ నందు సంప్రదించాలని కోరారు.

దూరవిద్య కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

తిరుపతి విద్య,జూలై 7 ప్రభాతవార్త : ఎస్వీయూ డీడీఈ ఆధ్వర్యంలో పలు పీజీ, డిప్లొమో కోర్సులలో ప్రవేశాలకు సోమవారం నుంచి ఆన్లైన్ ధరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఆసక్తిగల అభ్యర్థులు ఎస్వీయూ డీడీఈ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వర్సిటీ అధికారులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9177220642,9705105270 నంబర్ల నందు సంప్రదిం చాలని సూచించారు.అలాగే పద్మావతి మహిళా వర్సిటీలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఎంఏ తెలుగు,ఎంకామ్, డిప్లొమో ఇన్ మ్యూజిక్ కోర్సులకు ఆన్లైన్ ధరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదలైంది.ఆసక్తిగల మహిళా అభ్యర్థులు వచ్చేనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మహిళా వర్సిటీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం.

తిరుపతి విద్య, జూలై 7 ప్రభాతవార్త: ఎస్వీయూ పరిధిలో ఈఏపీసెట్ 2025 కు సంబంధించి ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలకు సోమవారం నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎస్వీయూ లా కళాశాల భవనంలోనూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోనూ కౌన్సిలింగ్ ప్రక్రియకు సంబంధించి హెల్ప్ లైన్ సెంటర్లను ప్రారంభించారు.ఇందులో భాగంగా విద్యార్థులు ఈనెల 16వరకు రిజిస్ట్రేషన్, ధృవపత్రాల పరిశీలన చేసుకోవాల్సి ఉండగా,ఈనెల 13 నుంచి 18వ తేదీవరకు వెన్ఆప్షన్లకు అవకాశం కల్పించారు.19వ తేదీ అప్షన్స్ మార్పుకు అవకాశం ఇస్తూ ఈనెల 22న సీట్ల కేటాయింపు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

విద్యాసామాగ్రిని అందించిన మనోహర్

ప్రజా సమస్యలపై పోరాడేదే సిపిఐ

చిల్లకూరు, జూలై 7 ప్రభాతవార్త: నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తిరుపతి జిల్లా సిపిఐ కార్యదర్శి మురళి పేర్కొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో రెట్టపల్లి గ్రామంలో జరిగిన మండల ద్వితీయ మహాసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని రెట్టపల్లి గ్రామంలో సోమవారం చిల్లకూరు మండల ద్వితీయ మహాసభ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్యదర్శి మురళి పాల్గొని మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలను ఎవ్వరూ పట్టించుకోవడంలేదన్నారు. పెత్తందార్ల చేతుల్లో ఉన్న నక్కల వారికండ్రిగ భూములను పేదలకు మంచి ఇవ్వాలని, మండలంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్న పెంచలయ్య, గూడూరు సిపిఐ కార్యదర్శి ఎస్.కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు సివిఆర్ కుమార్, ఏఐటీయూసీ గూడూరు ప్రధాన కార్యదర్శి నారాయణ, చిల్లకూరు మండలం కార్యదర్శి రమేష్ బాబు, నేలపల్లిరెట్టపల్లి శాఖ కార్యదర్శి చెన్నూరు రాఘవయ్య, తలారి మస్తానయ్య, సిపిఎం నాయకులు ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు నిరసన

కోట,జూలై 7 ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయాలం ఎదుట సోమవారం మండల పరిధినిలోని చంద్రశేఖపురం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు తమదైన శైలీలో నిరశన చేపట్టారు. చంద్రశేఖపురం గ్రామానికి చెందిన కూలీలకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గూడలిలో పనులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు తమ గ్రామంలోని ఉపాధి చూపాలని వారు కోరారు.అనంతరం ఎంపిడివో దీలిప్ కుమార్ కు వినతి పత్రం అంద చేశారు.

సుపరిపాలనలో తొలి అడుగు

పెళ్లకూరు, జూలై 7 ప్రభాతవార్త : పెళ్లకూరు మండలంలో మంగళవారం జరగబోవు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్‌రెడ్డి కోరారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో తాల్వాయిపాడు, కానూరు రాజుపాలెం, శిరసనం బేడు, చావాలి మొదలైన గ్రామాలలో జరిగే ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వేలూరు కళ్యాణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

పాఠశాలల్లో మెగా పండగ : ఎంఇఓ

కోట,జూలై 7 ప్రభాతవార్త : తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశా లలను మరింత బలోపేతం చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సమష్టి కృషితో బడుల్లో నాణ్యమైన విద్య పథకాల అమలుల్లో పారదర్శకత, అభివృద్ధి పనులు వేగవంతానికి దోహదపడేలా మెగా పీటిఎం (పేరెంట్స్ టిచర్స్ మీటింగ్)2.0 కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖధికారి డి,మస్తానయ్య తెలిపారు. ఆమేరకు ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. మెగా పీటిఎం,2.0 కార్యక్రమం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటలకు వరకు జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనం, విద్యార్థి మిత్ర కిట్లు, తరగతలు నిర్వహాణ,హజరు, పిల్లల నమోదు, అభ్యసన సామర్థ్యాల తదితర అంశాలపై చర్చించి తీర్మానాల చేయాల్సి ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు సంబందించి అన్ని వివరలతో కూడిన ప్రోగ్రెస్ కార్లు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.ప్రతి విద్యార్థి తల్లి పేరుతో మొక్క నాటి పెంచేందుకు అవసరమైన మొక్కలను పంపణి చేస్తారని పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి : ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, జూలై 7 ప్రభాతవార్త : నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాదను ఎమ్మెల్యే కురగొండ్ల రామకృష్ణ కోరారు. తిరుపతిలో జరిగిన విజన్ ప్లాన్ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగానే సత్య ప్రసాద్ కలిసి కోరారు. రైతులకు ఎంతగానో ఉపయోగపడే ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులకు నిధులు ఇవ్వాలని కోరారు. సోమశిల స్వర్ణముఖి కాలువను పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనుల అంచనాల నివేదికను అందజేశారు. సీఎంకు పంపుతానని మంత్రి తెలిపారు.

కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

వెంకటగిరి, జూలై 7 ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వడ్డీపల్లి చెంగయ్య కోరారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద మానవహారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ పెంచలయ్య, నాయకులు ప్రసాద్, సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, రమణయ్యలు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారాన్ని తొలగించాలి

వెంకటగిరి, జూలై7 ప్రభాతవార్త : పట్టణంలోని డ్రైనేజీ కాలువలో పేర్కొని ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని 14వ వార్డు కౌన్సిలర్, నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య కోరారు. మున్సిపాలిటి పరిదిలో గల బొగ్గుల మిట్ట రాములవారి గుడి దగ్గర నీటి మోటర్ షాక్ కొడుతున్నట్లు తెలిపారు. మోటార్ తీసుకొని వెళ్ళిన మున్సిపాలిటి వారు ఇంతవరకు మోటార్ అమార్చలేదు అని చెప్పారు. గెట్‌వాల్ కూడా పనిచేయడం లేదు వాటిని వెంటనే బాగుచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలు సంబందిత అధికారులు, చైర్పర్సన్, కమిషనర్, శానిటీ ఇన్స్పెక్టర్, ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ వారు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. సుధర్శన్ నగర్ సచివాలయంలో సోమవారం ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకే డాక్టర్ అవస్థలు పడుతున్న పాడి రైతులు

బాలాయపల్లి, జూలై 7 ప్రభాతవార్త: ఐదు పశువైద్య శాలలకు ఒకే డాక్టర్ దిక్కు అయ్యారు. మండలంలో పశువైద్యం కుంటు పడడంతో పశువులు అనారోగ్య పాలు అవుతున్నాయి. పాడి రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు కూడా అవుతున్నారు. మండల కేంద్రమైన బాలాయపల్లిలోని బస్సు వైద్యశాలకు వైద్యాధికారి లేకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడి పశువైద్యాధికారి సుధీర్ సైదాపురం మండలానికి బదిలీ అయ్యారు. ఇక్కడ పశువైద్యశాలకు రెగ్యులర్ డాక్టర్ను ఎవరిని నియమించలేదు. గూడూరు మండలం చెన్నూరు, బాలయ్యపల్లి, నిడిగల్లు, చలమన్నూరు, జయంపు గ్రామాల్లో ఉంటున్న పశువైద్యశాలలకు ఒకే డాక్టర్ను నియమించారు. మండలంలో 54 గ్రామాలు ఉండగా పశువైద్య శాఖ అధికారులు లేకపోవడంతో పాడి రైతుల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికాలే చర్య తీసుకుని వైద్యాధికారులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గ్రీవెన్స్‌డేలో ఎమ్మార్వోకి సన్మానం

పెళ్లకూరు, జూలై 7 ప్రభాతవార్త: మండలంలో శుక్రవారం నాడు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ హరికృష్ణను మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ హరికృష్ణ మాట్లాడుతూ ఇక్కడకు తహశీల్దార్‌గా రావడం నాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఎంపీడీవో ప్రమీలరాణి ఏవో విజయభారతి ఎంఈఓ మించల శంకరయ్య ఏపిఎం హేమమాలిని మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెదేపా ఫ్లెక్సీలు చించివేతపై ఫిర్యాదు

పెళ్లకూరు, జూలై 7 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన నారా లోకేష్ ఆదివారం నాడు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయం నుంచి జాతీయ రహదారిపై నెల్లూరుకి వెళ్లడం జరిగింది. దీనిలో భాగంగా పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామంలో జాతీయ రహదారిపై లోకేష్‌కు స్వాగతం పలుకుతూ తెలుగుదేశం నాయకులు శిరసనం భేటీ చైతన్య కృష్ణారెడ్డి రాకేష్ రెడ్డి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని కొంతమంది వైకాపా పార్టీకి సంబంధించిన వ్యక్తులు ధ్వంసం చేసి చించేసారని సోమవారం నాడు పెళ్లకూరు పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం పార్టీ నాయకులు శిరసునం బేటి చైతన్య కృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై మా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించి న్యాయం చేయాలన్నారు.

బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం

చిల్లకూరు, జూలై 7 ప్రభాతవార్త : మండలం పరిధిలోని పాలిచెర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు గత ఎనిమిదేళ్ళ కాలంలో చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ప్రధానోపాధ్యాయిని అనసూయ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపిన అంకిత భావం గొప్పదన్నారు. ఉపాధ్యాయులు వై.చంద్ర,కుమార్, పి.మంజుశ్రీ, ఎం.ఆదిలక్ష్మి, పి.సురేంద్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మాధవయ్య, శ్రీనివాసులు, ప్రజేంద్ర, సుగుణ,లీల, కామేశ్వరి, మధుసూధన్‌రావు, విధ్యుల్లతతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరణ

గూడూరు, జూలై 7 ప్రభాతవార్త : డివిజన్ పరిధిలోని సమస్యలు వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ప్రదానంగా భూ సమస్యలు మీద వినతులు స్వీకరించారు. సమస్యలను పరిష్కారిస్తామ న్నారు.

గూడూరులో పశుగ్రాస వారోత్సవాలు

గూడూరు, జూలై 7 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో పశుగ్రాస వారోత్సవం సందర్భంగా పాడి రైతులకు పశుగ్రాసంపై గూడూరు పశు వైద్య శాల సహాయ సంచాలకులు సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిమేత లేనిదే పాడి ఎప్పుడు లాభ సాటి కాదన్నారు. నాణ్యమైన పశుగ్రాసాలను పండించి శాస్త్రి పద్ధతుల్లో పశువుల మేపినట్లయితే అధిక పాల ఉత్పత్తి సాధిస్తూ, పాల ఉత్పత్తి ఖర్చు తగ్గించవచ్చు అన్నారు. దీనివలన పశువులు వ్యాధులు బారిన పడవు అన్నారు. అనంతరం పశుగ్రాసాల్లోని రకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను గాడిలో పెడుతున్న లోకేష్ : ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు, జూలై 7 ప్రభాతవార్త : విద్యా శాఖ మంత్రిగా సంచలనాత్మక నిర్ణయాలతో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నారా లోకేష్ సమర్ధంగా గాడిలో పెడుతున్నారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. సుపరిపాలన –తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గోపాలకృష్ణాపురంలో ఇంటింటికీ వెళ్లి గత ఏడాది పాలనలో టిడిపి అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి 16 వేలకు పైగా టీచర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోందన్నారు. చిత్తూరు జిల్లాకే 2000 పోస్టులు వచ్చాయన్నారు. అలాగే రాష్ట్రంలో పాఠశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నారన్నారు. గతంలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకూ ఒకే టీచర్ వుండడం వల్ల విద్యార్థులకు సక్రమంగా బోధన జరిగేది కాదన్నారు. ప్రస్తుతం ఒకొక్క తరగతికి ఒకొక్క ఉపాధ్యాయుడిని నియమిస్తున్నారని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అన్ని పాఠశాలలకు అవసరమైన అదనపు గదులకు సంబంధించిన ప్రతిపాదనలు ఇవ్వాలని మండల విద్యాశాఖాధికారులను ఆదేశించానని, ప్రభుత్వానికి ఆ ప్రతిపాదనలు అందించి అవి మంజూరయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. గత వైసిపి హయాంలో శెనగపప్పు చిక్కిపైన కూడా నాయకులు తమ బొమ్మలు వేసుకున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి పాలనలో మధ్యాహ్నా భోజనం పథకం కూడా సమర్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య, రూరల్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.బాలాజీ, వెంకటేష్, మాజీ రూరల్ అధ్యక్షుడు కరుణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గారూ...

మహిళలపై కాస్త దయ చూపండి సారూ!

- బదిలీలు జిల్లాల నుంచి జిల్లాకు చేయకండి- వార్డు నుంచి వార్డులకు బదిలీ చేసి న్యాయం చేయండి
- కలెక్టరేట్‌లో మంత్రికి వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శుల వినతి

తిరుపతి కలెక్టరేట్, జూలై 7 ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ గారూ మహిళలపై కాస్త దయ చూపి వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులను జిల్లాల నుంచి జిల్లాలకు కాకుండా వార్డు సచివాలయం నుంచి మరో వార్డు సచివాలయాలకు బదిలీలు చేసి న్యాయం చేయాలని కలెక్టరేట్‌లో సోమవారం మంత్రిని వార్డు సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 695 మంది వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులున్నామని అయితే నేడు అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం బదిలీ పక్రియలో భాగంగా వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులను ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు బదిలీలు చేయడం దారుణం అన్నారు. గత ఐదేళ్ళ కాలంలో ఎన్నో కష్టనష్టాలకు గురి అయ్యామని, మమ్మల్ని దృష్టిలో ఉంచుకుని ఒక వార్డు నుంచి మరో వార్డుకు బదిలీలు చేసి పుణ్యం కట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని జిల్లాల్లో మాత్రం ఒక వార్డు నుంచి మరో వార్డుకు బదిలీలు జరుగుతున్నాయని, అయితే తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న వారిని మాత్రం తిరుపతి నుంచి చిత్తూరు జిల్లాకు, అదే విధంగా అన్నమయ్య జిల్లాలకు బదిలీలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.వార్డు సచివాలయాల్లో పనిచేసే మిగతా సిబ్బందికి మాత్రం ఒక వార్డు నుంచి మరో వార్డుకు బదిలీలు చేస్తున్నారని, అయితే వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులను మాత్రం ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు బదిలీలు చేయడం మానుకోవాలన్నారు. మహిళలను దూర ప్రాంతాలకు బదిలీలు చేయడం ద్వారా రక్షణ కరువౌవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం మీద జీవో ఎంఎస్ నెం. 6ను పరిగణలోకి తీసుకుని జీవో నెం.6కు ప్రాధాన్యత ఇచ్చి బదిలీలు చేయాలని వారు కోరారు. ఆ కార్యక్రమంలో దాదాపు 50 మంది వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 284 అర్జీలు అందాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు కలెక్టర్, జేసీ, తిరుపతి కమిషనర్ నారపరెడ్డి మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాని, రెవెన్యూ అధికారి నరసింహులు, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

సింహవాహనంపై అలరించిన కోదండరాముడు

తవణంపల్లె, జూలై 7 ప్రభాతవార్త: మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సీతా లక్ష్మణ సమేతుడైన కోదండరాముడు సింహవాహనంపై ఊరేగుతూ భక్తులకు అలరించారు. ఈకార్యక్రమానికి టి.పుత్తూరుకు చెందిన వేపంజేరి తులసిరామిరెడ్డి కుటుంబీకులు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి అలంకరించి అర్చకులు ప్రత్యేకపూజలతో ధూపదీప నైవేద్యాలను సమర్పించారు.అనంతరం అలంకరించిన సింహవాహనంపై వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అంతకు ముందు టి.పుత్తూరుకు చెందిన ఎ.లోకనాధరెడ్డి, కె.ప్రసాద్‌రెడ్డి, పి.కోదండరెడ్డిలు ఉభయదారులుగా ఆలయంలో ఉదయం తిరుమంజనం, పాలాభిషేకం నిర్వహించగా సాయంత్రం ఊ ంజల్‌సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర మ్మకర్త సిద్దేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

జగన్ పర్యటన ప్రదేశాలను పరిశీలించిన పెద్దిరెడ్డి

బంగారుపాళ్యం, జూలై 7 ప్రభాతవార్త: మామిడి రైతులను పరామర్శించడానికి బుధవారం బంగారుపాళ్యంలో వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ మేరకు జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్న ప్రదేశాలను సోమవారం మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించారు. చెన్నై–బెంగళూరు జాతీయ రహదారి కొత్తపల్లి గ్రామ సమీపం వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం వైఎస్ జగన్ బంగారుపాళ్యం వరకు చేపట్టనున్న ర్యాలీ ప్రదేశాలను మాజీ మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే, పూతలపట్టు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్, మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, మండల వైకాపా కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

డ్రైనేజీ పూడికతీత పనులను ప్రారంభం

చిల్లకూరు, జూలై 7 ప్రభాతవార్త: మండలం రామారెడ్డి పాలెం వద్ద గల బల్లవోలు డ్రైనేజీ పథకంనకు సంబంధించి పూడికతీత పనులను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అదేశానుసారం ప్రముఖ పారిశ్రామిక వేత్త పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ సహాయ సహకారాలతో బల్లవోలు గ్రామ ఉపసర్పంచ్ టిడిపి నాయకుడు దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి, వేల్లపాలెం సర్పంచ్ రావుల వెంకటేశ్వర్లు, రామారెడ్డి పాలెం టిడిపి నాయకుడు, ముని శేఖర్ గౌడ్, ఏరూరు టిడిపి నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, చింతవరం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ బల్లవోలు డ్రైనేజీ పూడికి తీయడం వలన వేలపాలెం, బల్లవోలు, చింతవరం, రామారెడ్డి పాలెం, పల్లమాల నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామాలకు సంబంధించిన వరి పొలాలలో వర్షానికి కురిసిన నీరు అంతా కూడా ఈ డ్రైనేజీ కాలువ ద్వారా ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. దీనివలన రైతులు తమ పొలాలలో వరి నాట్లు వేయడానికి అవకాశం కలుగుతుంది.

టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

గూడూరు, జూలై 7 ప్రభాతవార్త: టిడిపితోనే గ్రామాల అభివృద్ధి అని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండల పరిధిలోని మితాత్మకూరు, పగడాల పల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందచేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి హయంలోనే అభివృద్ధి గ్రామంలో జరిగినది తప్ప, ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుట్టి వెంకటేశ్వర్లు నాయుడు, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, మట్టం శ్రావణిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

చిల్లకూరు, జూలై 7 ప్రభాతవార్త: మండలంలోని లింగవరం గ్రామం నందు తాని సుధాకర్ కుటుంబానికి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ 10 వేల రూపాయిలు ఆర్థిక సహాయంను లింగవరం గ్రామ నాయకులు తాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమతం బుజిగేంద్ర, తాని వెంకట కిష్టయ్య, దార వెంకటేశ్వర్లు, నెల్లూపూడి రాంమోహన్, తిరుమూరు శ్రీనయ్య, తాని నిఖిల్, తాని శివ, వాదనలా శ్రీధర్, తిరుమూరు సీతారామయ్య, దార శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాలు ఉపయోగపడతాయి : ఎంపీడీవో

బాలాయపల్లి, జూలై 7 ప్రభాతవార్త : చెత్త నుండి సంపద కేంద్రాలు పంచాయతీల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ తెలిపారు. మండలంలోని మన్నూరు, పల్లిపాడు, అలిమిలి గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను ఎంపీడీవోతో కలిసి డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రాజు, పరిశీలించారు. చెత్త నుండి సంపద కేంద్రాల్లో వర్మి కంపోస్ట్ ఎరువు తయారు చేసే విక్రయించడం ద్వారా ఆదాయం వస్తుందని తెలిపారు. చెత్తా చెదారాన్ని వీధిలో వేయకుండా పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించాలని సూచించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సచివాలయాన్ని ఆయన ఆకస్మిక దానికి చేశారు.

పంచాయతీల పురోగతిపై ఈ నెల 9న సమావేశం

బాలాయపల్లి, జూలై 7 ప్రభాతవార్త : పంచాయతీల పురోగతిపై ఈనెల తొమ్మిదో తేదీ 2.0 కార్యక్రమం పై సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలకు సెక్షన్ ఇస్తున్నట్లు తెలిపారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా అధికారి

ఏర్పేడు, జూలై 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వున్న బిసి సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా బిసి సంక్షేమ అధికారి భరత కుమార్‌రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు తయారుచేసిన భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భరత కుమార్‌రెడ్డి, బిసి సంక్షేమ అధికారిణి జ్యోత్స్న విద్యార్థులతో కలసి సహ పంక్తి భోజనం చేశారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి, ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్